A1TV NEWS


# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 60 మంగళవారం - 29-ఆగస్ట్ - 2023 పేజీలు 4. వెల :4 /

## చంద్రబాబుకు సొంత కొడుకుపై నమ్మకం లేకనే

# తెరపైకి ప్యాకేజి స్టార్..




(ఆంధ్ర ప్రగతి నగరి ఆగస్టు 28: జగనన్న విద్యా దీవెన పథకం కింద రాష్ట్రంలోని 2022- 23 విద్యా సంవత్సరంలో మూడవ త్రైమాసికానికి (ఏప్రిల్23- జూన్23) చెందిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆర్థిక సాయాన్ని అర్హులైన 9,32,235 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ 8,44,336 మంది తల్లుల ఖాతాల్లో రూ. 680.44 కోట్లను చిత్తూరు జిల్లా నగరి వేదికగా సీఎం జగన్ జమ చేశారు. అదే విధంగా నగరిలో సుమారు రూ.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జగనన్న విద్యా దీవెన పథకం కింద రూ. 15,593 కోట్లు జమ చేశామని తెలిపారు. ఇచ్చిన మాట తప్పడం, మడమ తిప్పడం ఎన్నటికీ జరగదని, చంద్రబాబులా కుట్ర రాజకీయాలు చేయమని సీఎం జగన్ అన్నారు. ఎన్నికల అనంతరం మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనత చంద్రబాబుదని, ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన ఘనత మాదని సీఎం జగన్ పేర్కొన్నారు.

2


# ఏపీలోని స్కూళ్లలో సెల్ఫోన్లు బ్యాన్!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 28: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్మార్ట్ఫోన్లు వాడడంపై నిషేధం నిషేధం విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. టీచర్లు తరగతి గదుల్లోకి తమ మొబైల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావకూడదని స్పష్టం చేసింది ఏపీ విద్యాశాఖ. టీచర్లు క్లాస్ రూముల్లోకి వెళ్లే ముందు తమ ఫోన్లను హెడ్ మాస్టర్లకు అప్పగించాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ హెచ్చరించింది. చాలా మంది ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్లను వ్యక్తిగత పనులకు వాడుతున్నారన్న ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసకున్నారు. స్కూళ్లలో బోధనా ప్రమాణాల పెంపునకు స్మార్ట్ ఫోన్ల వినియోగం ఆటంకంగా మారిందని విద్యాశాఖ చెబుతోంది. కొత్తగా తీసుకువచ్చిన ఈ నిబంధన కఠినంగా అమలయ్యేలా అన్ని జిల్లాల డీఈవోలు, ఆర్జేడీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు అధికారులు.

యునెస్కో 2003 లో ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ తన ఆదేశాల్లో పేర్కొంది. ఆగస్టు మూడో తేదీన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నిర్వహించిన సమావేశంలో నిపుణుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. స్కూళ్లలో టెక్నాలజీ వినియోగం-గుడ్ గవర్నెన్స్?కు సంబంధించి విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.




నిపుణుల నుంచి సేకరించిన అభిప్రాయాలకు అనుగుణంగా స్మార్ట్ ఫోన్లతో విద్యార్థుల అకడమిక్ పెర్మార్మెన్స్?కు కు నష్టం కలుగుతుందన్న కారణంతో తరగతి గదుల్లో స్మార్ట్ ఫోన్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ఏపీ విద్యాశాఖ తెలిపింది. టీచింగ్ టైమ్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ వాడకూడదని ఆదేశాల్లో పేర్కొంది. తరగతిలో విద్యార్థుల హాజరు తీసుకున్న తర్వాత మొబైల్ ఫోన్ లను సైలెంట్ లో ఉంచి ప్రధానోపాధ్యాయుడికి అప్పగించాల్సి ఉంటుందని తెలిపింది. ఒకవేళ టీచింగ్ అవసరాల కోసం స్మార్ట్ ఫోన్ ను క్లాస్ రూమ్ లోకి తీసుకెళ్తే.. ముందుగానే హెచ్ఎం అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. టీచర్లు ఉదయం తొమ్మిదిన్నరకు ముందు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాల్సి



ఉంటుందని ప్రభుత్వం తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. మొదటి సారి ఈ నిబంధన ఉల్లంఘిస్తే మరోసారి ఇలా చేయమని సంబంధిత హెచ్ఎం కు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

రెండోసారి ఇలానే జరిగితే.. మండల విద్యాశాఖాధికారితో మాట్లాడిన తర్వాత మాత్రమే సెల్ ఫోన్ తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. అయితే.. మూడో సారి ఇదే మిస్టేక్ రిపీట్ అయితే.. ఉపాధ్యాయుడి సెల్ ఫోన్?ను డీఈవో?కు సరెండర్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డీఈవోతో చర్చించి.. సర్వీస్ రిజిస్టర్?లో నమోదు చేసి సెల్ ఫోన్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులపై టీచర్లు ఎలా స్పందిస్తారనేది ఆసక్తిగా మారింది.

# ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల చేసిన రాష్ట్రపతి.







ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 28: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 100 రూపాయల నాణెం విడుదల చేసింది. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి నందమూరి కుటుంబ సభ్యులతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా వంద రూపాయల స్మారక చిహ్నాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విడుదల చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి మాట్లాడుతూ

భారతీయ సినిమా చరిత్రలో ఎన్టీఆర్ ఎంతో ప్రత్యేకమని.. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఆయన నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారని.. ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు.

స్మారక నాణెం విడుదల ఎన్టీఆర్‌కు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఎన్టీఆర్ తనయ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబు, నందమూరి బాలకృష్ణతోపాటు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు.



## ఎన్నికలకు ముందే ఈ అక్రమాలు సరిదిద్దాలని ఈసీని కోరాం


-: చంద్రబాబు



ఢిల్లీలో సీఈసీ రాజీవ్ కుమార్ తో టీడీపీ అధినేత చంద్రబాబు భేటీ ముగిసింది. దాదాపు గంటపాటు ఈ సమావేశం జరిగింది. ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి వెలుపలికి వచ్చిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలను ఎన్నికల సంఘానికి వివరించామని తెలిపారు. సీఈసీతో పాటు ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లను, ఇతర రాష్ట్రాల ఐఏఎస్ లను ఏపీలో పర్యటించాలని కోరామని వెల్లడించారు. రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై ఉన్నతస్థాయి కమిటీ నియమించాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. నిబంధనలను ఉల్లంఘించే పార్టీలను రద్దు చేసే అధికారం ఈసీకి ఉందని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉందని, కేవలం ఒక పార్టీకి చెందిన ఓట్లను తొలగించే ఆలోచన రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ రాలేదని అన్నారు. ఓటర్ల తొలగింపుపై సాక్ష్యాధారాలతో సహా ఇప్పటికే చాలాసార్లు పోరాడామని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నరేళ్లలో నాలుగైదు ఎన్నికలు జరిగాయని చంద్రబాబు వెల్లడించారు. ఒక పార్లమెంటు ఉప ఎన్నిక జరిగితే పెద్ద సంఖ్యలో బోగస్ ఓటరు కార్డులు ముద్రించారని ఆరోపించారు. ఎక్కడికక్కడ ఇష్టానుసారం ఓట్లేస్తుంటే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాం... అయినప్పటికీ చర్యలు తీసుకోలేకపోయారని పేర్కొన్నారు. “వీళ్లు పంచాయతీ సచివాలయం అనే ఒక వ్యవస్థను తీసుకువచ్చారు. ఇందులో ఉండే 1.30 లక్షల మందికి బీఎల్వో విధులు, ఎన్నికల విధులు కేటాయిస్తున్నారు. వాలంటీర్ల సాయంతో డేటా సేకరించి ప్రైవేటు ఏజెన్సీకి పంపిస్తున్నారు. ఆ సేకరించిన సమాచారం ద్వారా టీడీపీ, ఇతర పార్టీల ఓటర్లను గుర్తించి వారిని తొలగిస్తున్నారు. వీటన్నింటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాం. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లకుండా, వాలంటీర్లే ఇంటింటికీ వెళ్లి ఓటర్ల గణన చేపడుతున్నారు. విశాఖలో ఓ విధానం అంటూ లేకుండా 40 వేల ఓట్లను తీసేశారు. మచిలీపట్నంలోనూ 5 వేలకు పైగా ఓట్లను తీసేశారు. చర్యలు తీసుకోవాల్సిందేనని ఎస్ఈఓ స్పష్టం చేసినా అధికారులు అందుకు సిద్ధంగా లేరు. ఉరవకొండలో పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ గట్టిగా పోరాడడంతో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. అయితే ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసినంత మాత్రాన ఓట్ల అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని భావించడంలేదు. దొంగ ఓట్లు చేర్చడం, ఉన్న ఓట్లు తొలగించడం, చనిపోయినవారిని జాబితాలో చేర్చడం... ఇలా 15 లక్షల ఓట్లను తారుమారు చేసినట్టు సాక్ష్యాధారాలతో సహా ముందుకు వచ్చాం. వీటన్నింటినీ ఓ సీడీ రూపంలో పొందుపరిచాం. సున్నా డోర్ నెంబరుతో పెద్ద సంఖ్యలో ఓట్లను జాబితాలో పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే ఈ అక్రమాలను సరిదిద్దాలని కోరాం” అని చంద్రబాబు వివరించారు

# జగనన్న విద్యా దీవెన కింద విద్యార్థులకు సంబంధించి రు. 24.52 కోట్లు జమ.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**




ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 28:
జగనన్న విద్యా దీవెన క్రింద ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికానికి సంబందించి 34,879 మంది విద్యార్థులకు సంబంధించి 31,494 మంది తల్లుల ఖాతాల్లో రు. 24.52 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా నగరి బహిరంగ వేదిక నుంచి జగనన్న విద్యా దీవెన పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 680.44 కోట్ల రూపాయలను కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జగనన్న విద్యా దీవెన ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి జమ చేసే వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా, సంక్షేమ శాఖ డిడి చింతామణి, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు తదితరులు వీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికానికి సంబందించి 34,879 మంది విద్యార్థులకు సంబంధించి 31,494 మంది తల్లుల ఖాతాల్లో రు. 24.52 కోట్లు జమ చేశామన్నారు.
జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 5,981 మంది విద్యార్థుల తల్లులకు రు.4.16 కోట్లు, బనగానపల్లిలో 6,238 మంది విద్యార్థుల తల్లులకు రు.4.36 కోట్లు, డోన్ లో 5,002 మంది విద్యార్థుల తల్లులకు రు.3.39 కోట్లు, నందికొట్కూర్ లో 5,316 మంది విద్యార్థుల తల్లులకు రు.3.54 కోట్లు, నంద్యాలలో 5,896 మంది విద్యార్థుల తల్లులకు రు.4.60 కోట్లు, పాణ్యంలో 1,803 మంది విద్యార్థుల తల్లులకు రు.1.29 కోట్లు, శ్రీశైలంలో 4,643 మంది విద్యార్థుల తల్లులకు రు. 3.14 కోట్లు, వెరసి మొత్తం 34,879 మంది విద్యార్థులకు సంబంధించి 31,494 మంది తల్లుల ఖాతాల్లో రు. 24.52 కోట్లు నేరుగా జమ చేశామని కలెక్టర్ వివరించారు.
ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని విద్యార్థులకు కలెక్టర్ హితబోధ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదు....చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందాన్నారు.

# జగనన్నకు చెబుదాం - స్పందన వినతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

-ఓటర్ల జాబితా సవరణ ఇంటింటి రీ సర్వే పకడ్బందీగా చేపట్టండి

-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 28:
జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో స్వీకరించిన వినతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రీఓపెన్ కాకుండా నిర్ణీత కాల పరిమతిలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, ఇతర జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రీఓపెన్ కాకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగులో వున్న రీఓపెన్ కేసులు, నితిన్ ఎస్ఎల్ఏ లో ఉన్న సర్వీసులు, ఎపి సేవా సర్వీసులకు సంబంధించి దరఖాస్తులన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు.
స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి బూత్ స్థాయి అధికారులతో రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఎలక్ట్రోరల్ అధికారి 1000 ఓటర్ల తొలగింపులను, నియోజకవర్గ స్పెషల్ అధికారి 500 తొలగింపులకు సంబంధించి వెరిఫికేషన్ ను స్వయంగా పర్యవేక్షించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బూతు స్థాయి అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.
అంతకుముందు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, ఇతర జిల్లాధికారులు జిల్లాలోని నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి 185 అర్జీలు స్వీకరించారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1)సిరివెళ్ళ మండలం చెన్నూరు గ్రామ వాస్తవ్యుడు జీ.జేమ్స్ 2018 సంవత్సరంలో 1.80 లక్షల రూపాయలతో మిని గోకులం కట్టుకున్నానని.... ప్రభుత్వం నుండి ఇంతవరకు సంబంధించిన బిల్లు



మంజూరు కాలేదని నా ఈ సమస్య ను పరిష్కరించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)నంద్యాల పట్టణంలోని పొన్నాపురం కాలని చెందిన ఎండీయు ఆపరేటర్లు రేషన్ డిస్ట్రిబ్యూషన్ చేయుటకు గత రెండు నెలలుగా రెండు సార్లు తంబు పెట్టినప్పటికీ డిస్ట్రిబ్యూషన్ ఆలస్యం అవుతోందని.... అలాగే ప్రజల దగ్గర అనేక సమస్యలు ఎదుర్కుంటున్నామని ఈ రెండు తంబుల వల్ల హెల్పర్లకు పని భారం అయ్యి వాళ్ళు రావడం లేదని, ఒక్కో కార్డు దారునికి 15 నిమిషాలు పడుతుందని ఈ సమస్య ను పరిష్కరించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

# విద్యుత్ అమరవీరుల త్యాగాలు మరువబోము. -సిపిఎం

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
నంద్యాల పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆఫీస్ నందు విద్యుత్ అమరుల సంస్మరణ సభ జరిగింది, ఈ యొక్క సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించి నడిపించారు ,ముందుగా 2000 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో బషీర్బాగ్ దగ్గర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కాల్పులు జరిపింది ,ఈ యొక్క కాల్పులలో కామ్రేడ్ రామకృష్ణ ,కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి, కామ్రేడ్ బాలస్వామి, అమరులైనారు వారి యొక్క త్యాగాలు మరువబోము అని వారి చిత్రపటానికి పూలమాలవేసి వారు ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మీద 750 కోట్ల రూపాయలు విద్యుత్ భారం మోపాడు, ఆ యొక్క విద్యుత్ భారాలు ప్రజలు మోయలేక తెలుగుదేశం పార్టీ మీద తీవ్ర వ్యతిరేకత వచ్చింది ,ఆ యొక్క వ్యతిరేకతను ప్రభుత్వం మీద తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీ చలో హైదరాబాద్ పిలుపునిచ్చింది, చలో హైదరాబాద్కు లక్షలాదిమంది ప్రజలు బయలుదేరి వచ్చారు ,చంద్రబాబు నాయుడు విద్యుత్ బారాలు తగ్గించకుండా హైదరాబాద్ బషీర్బాగ్ దగ్గర కాల్పులు జరిపించి ,లాఠీలతో కొట్టించి బస్మవాయువు ఉపయోగించి ,ప్రజలకు అడ్డంగా ముళ్ళకంచెలు వేసి అనేక రకాల ఇబ్బందులు చంద్రబాబునాయుడు పెట్టాడు, ప్రజల మీద సిపిఎం పార్టీ నాయకుల మీద కాల్పులు జరిపించాడు ,అప్పుడు ఆ యొక్క ఉద్యమానికి ఊపిరి పోసిన సిపిఎం పార్టీ నాయకులు మీద కాల్పులు జరిపించాడు, ముగ్గురు చనిపోగా వందలాదిమంది కార్యకర్తలకు లాటి చార్జి జరిపించాడు ,చేతులలో నుంచి బుల్లెట్లు కూడా దూసుకొని పోయాయి, ఆ యొక్క ఉద్యమంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని 2002 సంవత్సరంలో కూలిపోయింది ,తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ,రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా రైతులకు, దళితులకు, ఉచిత కరెంటు ఇచ్చాడు, అయితే ఇప్పుడు ఆయన వారసుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మా నాయన యొక్క ఆశయాలు ముందుకు తీసుకొని పోతాను ప్రజల మీద భారాలు వెయ్యను అని చెప్పి ,ఈరోజు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజల పైన పదివేల కోట్ల రూపాయలు విద్యుత్ బారాలు మోపాడు, ఈ యొక్క విద్యుత్ భరాలతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు ,దళితులకు ఉచిత కరెంటు తీసేశాడు, రైతులకు 9 గంటలు పగులు ఉచిత కరెంటు ఇస్తానని మాట మార్చాడు ,ఇప్పుడు రైతులకు కూడా బోర్లకు మీటర్లు బిగించాలని చూస్తున్నాడు, అదేవిధంగా ప్రజల మీద ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకు తింటున్నాడు, కాబట్టి విద్యుత్ చార్జీలు ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని పట్టణాలలో గ్రామాలలో ఈనెల 30 3,1వ తేదీలలో ప్రజల దగ్గర సంతక సేకరణ చేసి, సెప్టెంబర్ ఒకటవ తేదీన అన్ని సచివాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని, అదేవిధంగా సెప్టెంబర్ 3 మూడున నిరుద్యోగ సమస్య మీద రౌండ్ టేబుల్ సమావేశం, సెప్టెంబర్ 4వ తేదీన అన్ని మండల కార్యాలయంలో ధర్నాల నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ యొక్క కార్యక్రమాలకు విద్యుత్ చార్జీల భారం మోయలేని ప్రజలందరూ మద్దతిచ్చి ఈ యొక్క ధర్నాలకు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు, అదేవిధంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తోటమద్దులు ,పార్టీ జిల్లా నాయకులు మస్తాన్ వలి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్, సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కె ఎం డి గౌస్ ,వెంకట లింగం ,డి లక్ష్మణ్లుపాల్గొన్నారు.పట్టణ నాయకులు ఓ లక్ష్మణ్, శివ ,జైలాన్ ,హరి ,కృష్ణ, కిరణ్ మార్కు ,చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబుకు సొంత కొడుకుపై నమ్మకం లేకనే

# తెరపైకి ప్యాకేజి స్టార్..

విద్యార్థుల భవిష్యత్తు మార్చేలా చదువుల విప్లవం
పేదరికాన్ని నిర్మూలించగలిగే శక్తి చదువుకు మాత్రమే ఉందని, ఈ నాలుగేళ్లలో ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా పిల్లల చదువు పై దృష్టి పెట్టామని సీఎం జగన్ పేర్కొన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలు దేశంలో ఎక్కడా లేవని అన్నారు. స్కూళ్లలో ఆడిపిల్లల కోసం స్వేచ్ఛ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టామని, నాడు- నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చివేస్తున్నామని, పిల్లలకు విద్యా కానుకనిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ విద్యా దీవెన ద్వారా కాలేజీ యాజమన్యాన్ని ప్రశ్నించే హక్కు తల్లిదండ్రులకు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు. ప్రతి పేద కుటుంబ భవిష్యత్తు బాగుండాలనే కార్యక్రమాలు చేస్తున్నామని, ఇక పై తల్లిదండ్రులు పిల్లల చదువు కోసం అప్పులుపాలు అవ్వదని, వారి పిల్లల విద్యా భావిష్యత్తు నేను తొడు ఉంటా అని సీఎం జగన్ హామి ఇచ్చారు. ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒక ఇంజనీర్, ఒక డాక్టర్ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులు , ఐటీఐ వంటి సంస్థల్లో చదువుకోవడానికి ఆ సంస్థలు వసూలు చేస్తున్న ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తోందని, కాలేజీల ఫీజును కూడా చెల్లిస్తోందని సీఎం పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉంటూ చదువుకునే విద్యార్థులకు.. భోజన, వసతి ఖర్చులను కూడా ప్రభుత్వం జగనన్న వసతి దీవెన కింద చెల్లిస్తోందని, వీటిని ప్రతీ సంవత్సరం రెండు విడతలుగా ఇస్తోందని అన్నారు. ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ స్టూడెంట్స్కి రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులు చదివే వారికి రూ.20 వేల చొప్పున ఇస్తోందని చెప్పారు.
లిఅధికారం కోసం అబద్ధాలే కాదు అడ్డమైన గడ్డి తినడానికి కూడా వెనకాడని చంద్రబాబు "మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసి ఆ పెద్దమనిషి పేరు చెబితే ఒక్క మంచి పథకమైనా గుర్తువస్తుందా, ఒక్క వాగ్దానైనా నిలబెట్టున్నారా, అధికారం కోసం గడ్డి తినటానికి కూడా వెనకాడరు ఈ పెద్ద మనిషికి సొంత బలం మీద కానీ, సొంత కొడుకు మీద నమ్మకం లేక ప్యాకేజీ స్టార్ ని తీసుకువచ్చారు"- సీఎం జగన్
చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాల మాటలు చూస్తే ఆశ్చర్యం వేస్తుందని,ప్రజల్ని రెచ్చగొట్టే విధంగా, గొడవలు సృష్టించి శవరాజకీయాలు చేసే విధంగా, కుట్రపూరితంగా, వీరి మాటలు ఉంటున్నాయని సీఎం దుయ్యబట్టారు. చెప్పుకొవటానికి ఏ మంచి లేక వీరందరు ఆధారపడేది అబద్ధాల మీద, కుట్రల మీదేనని సీఎం ఎద్దేవా చేసారు. పుంగనూరులో అల్లర్లు సృష్టించి పోలీసుల మీద దాడి చేశారని గుర్తి చేశారు. కావాలనే పోలీసుల పై రాళ్లు రువ్వించారని, బీరు బాటీళ్లతో కొట్టించారని ఇది చాలా బాధ అనిపిస్తోందని సీఎం అన్నారు. "ఎన్నికల కమిషన్ కు కంప్లైంట్ ఇవ్వటానికి ఈ మనిషి ఢిల్లీకి వెళ్లారు. ఈ రాష్ట్రంలో తన మీద పోలీసులు హత్యాయత్నం చేశారంట.. వారు సృష్టించిన దొంగ ఒట్ల గూర్చి వారే కంప్లైంట్ ఇస్తారంట.. అబద్ధాలు మాత్రమే చెప్పే చంద్రబాబుకు, మీ బిడ్డకు మధ్య తేడా చూడండి"- సీఎం జగన్.
ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన ఈ బాబు నేడు ఎన్టీఆర్ కి దండ వేసి దండం పెడుతున్నారని, ఎన్నికల కోసం ముందు స్వర్గాన్ని చూపిస్తాడని తర్వాత ప్రజలు నరకం చూపిస్తాడని సీఎం జగన్ విమర్శించారు. అప్పటికి, ఇప్పటికి రాష్ట్రానికి ఇదే బడ్జెట్ అని.. మారిందల్లా ముఖ్యమంత్రి మాత్రమేనని, ప్రజలు తేడా గమనించాలని సీఎం కోరారు.

# స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు28:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా ఈరోజు
రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని
జడ్పీ సీఈవో సుబ్బారెడ్డి గారు, ఎం వెంకటసుబ్బయ్య డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్, డాక్టర్ జఫరుల్లా గారు డి సి హెచ్ ఎస్ నంద్యాల, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ జిల్లా అధికారి శ్రీధర్ రెడ్డి గారు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ఎస్ బి సి సి డిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పులిమద్దిలో భవిషత్తుకు గ్యారంటి టీడీపీ కార్యక్రమం.



ఆంధ్రప్రగతి నంద్యాలరూరల్ ఆగస్టు28:
నంద్యాల నియోజకవర్గం చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్ కు గ్యారంటీ పథకాలు గురించి ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు నంద్యాల మండలం లోని పులిమద్ది గ్రామంలో పర్యటించి, ఇల్లిల్లు తిరుగుతూ, చంద్రబాబు గారిని వచ్చే ఎన్నికల లో గెలిపించి ముఖ్యమంత్రి గా చెయ్యాలని ప్రచారం చేసిన నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మానంద రెడ్డి గారు. ఈ ప్రచారం లో నంద్యాల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, గ్రామ నాయకులు ఆళ్లగడ్డ పురుషోత్తం రెడ్డి, అమరేంద్ర రెడ్డి, సుబ్బారాయుడు, మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కానాల గ్రామంలో వేళా పాలా లేని విద్యుత్ కోతలు.

ఆంధ్రప్రగతి నంద్యాలరూరల్ ఆగస్టు28:
నంద్యాల మండలం కానాల గ్రామంలో ప్రతిరోజు వేలాపాల లేని విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షులు ఇ.చెన్నయ్య జిల్లా కార్యదర్శి కొమ్ము ప్రభాకర్లు అన్నారు.
ఈరోజు కానాల గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు చెన్నయ్య ప్రభాకర్లు మాట్లాడుతూ కానాల గ్రామంలో గత రెండు మూడు రోజులుగా వేలపాల లేకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా గంట నుండి రెండు గంటల పాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారని అన్నారు మరి ముఖ్యంగా నిన్న ఆదివారం రాత్రి తెల్లవారుజామున 3:00 నుండి తెల్లవారి ఉదయం తొమ్మిది గంటలు కావస్తున్న కరెంటు రాలేదు ఫోన్ చేస్తే పైనే పోయింది ఎప్పుడొస్తుందో ఏమో టైం చెప్పలేము అనే సమాధానం చెబుతున్నారని అన్నారు రాత్రి వేళలో విద్యుత్తు లేకపోవడంతో ప్రజలు ఉక్కపోతతో అలమటిస్తున్నారు ఒక పక్కన ఉక్క పోత మరోపక్క దోమలు బెడదతో అల్లాడుతున్నారని అలాగే దోమలు ఎక్కువ ఉండటంతో ప్రజలు దోమల కాటుక గురై ప్రాణాంతకమైన వ్యాధులు చికున్ గున్యా టైఫాయిడ్ మలేరియా తదితర ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు విద్యుత్ అధికారులు ప్రతినెల వేలకు వేలు విద్యుత్ బిల్లులు ప్రజల వద్ద ముక్కు పిండి వసూలు చేసుకుంటూ వినియోగదారులకు విద్యుత్ అధికారులు అసౌకర్యం కల్పించడం సరికాదని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు కోతలు లేకుండా చూడాలని అన్నారు.





# సెప్టెంబరు ఒకటిన సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బస్సు జాతకు ఘనంగా స్వాగతం పలకాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28 :
సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి ప్రజా కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కొరకు ప్రారంభమైన బస్సుజాత నంద్యాలకు సెప్టెంబర్ ఒకటవ తారీఖున రానున్న సందర్భముగా ఘనంగా స్వాగతం పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు.నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం హుస్సేన్నా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు నారాయణమ్మ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కంఠక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున రానున్న బస్సు జాతకు స్వాగతం పలికి అనంతరం మున్సిపల్ టౌన్ హాల్ లో ఉదయం 11 గంటలకు సాగు తాగు నీటి ప్రాజెక్టుల రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది కనుక ఈ సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు రైతులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు ఎం హబీబ్ బేగ్ షాహిన్నా ఖలీల్ మద్దయ్య శిక్షావలి రమణారెడ్డి సిద్దయ్య రెడ్డి దానం మా భాష అజీస్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సిమెంట్ వారు జిల్లాకు 65 ట్రాఫిక్ బారికేడ్స్ అందజేత - ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28: సోమవారంనాడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నాగార్జున సిమెంట్ వారు ట్రాఫిక్ క్రమద్దికరణకు కావలసిన 65 ట్రాఫిక్ ఐరన్ బారికెట్స్ లను అందజేశారు. జిల్లాలో వివిద పట్టణాలలో ముఖ్యమైన కూడళ్ళలో రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆటోలను ఆపడంవలన ప్రయాణించే వాహన చోదకులు మరియు పాదచారులు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం మానవ తప్పిదాల వలన, డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయి.కావున వాటిని నివారించేందుకు పోలీసు వారు పాఠశాలలో ,కాలేజీలలో విద్యార్థినీ విద్యార్థులకు మరియు డ్రైవర్ లకు ,ఆటో డ్రైవర్లకు వారున్నా ప్రదేశంలో ఎన్నో రకాలుగా వివిధ మార్గాలుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కువ మంది అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, తదితర తప్పుల వలన ప్రమాదాల బారిన పడటమే కాకుండ ఎదుటి వారిని కూడా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, దీని వలన ఎంతో మంది రోడ్డు ప్రమాదాలలో దుర్మరణం పాలవుతున్నారని మరియు చాలా మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు. కావున బైక్ లో కార్లు మరి ఇతర వాహనాల ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ చేయడం వల్ల ప్రమాదం జరుగుతుందని గ్రహించి వాహన వేగాన్ని నియంత్రించుటకు,ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నప్రదేశంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కొరకు,మరియు బందోబస్తులలో వాహనాల డైవర్షన్ కొరకు ఈ ఐరన్ బారికెట్స్ లను ఉపయోగించడం జరుగుతుందని వీటిని ఎంతో పెద్ద మనసుతో నాగార్జున సిమెంట్ వారు పోలీసు



వారికి వాటిని అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.
ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు ,నంద్యాల టౌన్ డి ఎస్ పి సి. మహేశ్వర్ రెడ్డి గారు,%×××% టౌన్ సిఐ నరసింహులు,ఆర్ ఇ సుధాకర్ ఆర్ ఎస్ ఐ సోమశేఖర్,నాగార్జున సిమెంట్ సీనియర్ మేనేజర్ టి.సాంబశివారెడ్డి గారు,సేల్స్ ఆఫీసర్ డి.కంబగిరి, డీలర్ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.




# లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థికి బంగారు వెండి పతకాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
నంద్యాల పట్టణంలోని లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థి ఏ. మధుతేజ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్ జె.రవి రాకేష్ జీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుండి 27 వ తేదీ వరకు చతీష్ గడ్ లో జాతీయస్థాయి లో జరిగిన పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ పోటీలలో తమ విద్యార్థి మధు తేజ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్స్ 75 కేజీల పోటీలలో బంగారు పతకము మరియు బెంచ్ ప్రెస్ పోటీలలో వెండి పథకము సాధించాడని పోటీలలో మొదటి స్థానం లో నిలిచారని తెలిపారు మధుతేజ ఈ పోటీలలో పాల్గొనడానికి కాలికమ్మ వారి గుడి లోని హనుమాన్ వ్యాయామశాల లోని వ్యాయమ ఉపాధ్యాయడు పుల్లయ్య దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడని తెలిపారు. మధుతేజ ను పాఠశాల ప్రిన్సిపల్ దీపాళి,ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థి ,విద్యార్థినులు అభినందించడం జరిగింది.

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం.

## - జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
నంద్యాల జిల్లాలో పనిచేస్తూ అనారోగ్యంతో మరియు వివిద కారణాల చేత మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో 11 పోలీసు కుటుంబాలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా పోలీసు కుటుంబ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.మరియు వారు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం వారి నుండి రావలసిన ఆర్థిక సహాయం అనగా విడో ఫండ్ ,కార్పస్ ఫండ్, ఫగ్ ఫండ్,గ్రూప్ ఇన్సూరెన్స్ మొదలగు ప్రభుత్వం నుండి అన్నీ విదాలుగా వారికి రావలసిన బెన్ఫిట్స్ ను కొంత మందికి అందజేయడం జరిగిందని,మరికొంత మందికి ఉధ్యోగాలను కూడా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా చెప్పవచ్చునని జిల్లా పోలీసు వారు పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మరియు మృత్యువాత పడిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.మీకు ఏ సహాయం కావాలన్న ఫోన్ ద్వారా గాని లేదా స్వయంగా జిల్లా పోలీసు కార్యలయంలో సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి. వెంకట రాముడు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అదికారి ఆర్ ఐ శ్రీనివాసులు, అడ్మినిస్రేటివే ఆఫీసర్ నిజాముద్దీన్ గారు, బడ్జెట్ సూపరింటెండెంట్ కవిత పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తాతిరెడ్డి తులసిరెడ్డి.

ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా ఆగస్టు 28:
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కృష్ణాజిల్లా ఏలూరు చింతలపూడి ప్రాంతంలో కొనసాగుతుంది.ఆదివారం నాడు నంద్యాల జిల్లా నుండి ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డితో పాటు కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు,మండ్ల గుర్రప్ప జూనియర్ న్యాయవాదులు మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు వెళ్లి మర్యాదపూర్వకంగా నారా లోకేష్ ను కలిసి పూల బొకే అందించారు. తదనంతరం నారా లోకేష్ తాతిరెడ్డి తులసి రెడ్డితో నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి పార్టీ కార్యకలాపాల గురించి చర్చించారు.



# రాజనెల్లి గడ్డ ఎర్రని గడ్డ ఎర్రని గడ్డలో ఫవర్ ఉంటుంది - మాజీ మంత్రి చంద్రశేఖర్



(జహీరాబాద్ ☐) రాజనెల్లి గడ్డ ఎర్రని గడ్డ ......
ఎర్రని గడ్డలో పుట్టినందుకు నన్ను జన్మించిన ఈ గడ్డ రుణం నేను తీర్చుకొనేందుకు వచ్చాను నన్ను ఆశీర్వదించడి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జహీరాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు.,సోమవారం తన సొంత గ్రామమైన రాజనెల్లి గ్రామంలో మాజీమంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ కు ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ... తాను జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వాడినని, కోహిర్ మండల్ రాజనెల్లి గ్రామానికి చెందిన నా తల్లిదండ్రులు ఉద్యోగరిత్య మార్పల్లి లో స్థిర పడ్డట్లు తెలిపారు.నేను వికారాబాద్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 5సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్లు లవ్ త్రాగునీరు సమస్యలు లేవని బడిలేని ఊరు లేదు అన్నారు.జహీరాబాద్ లోని చెరుకు రైతు సమస్యలు, వక్స్ బోర్డు భూముల సమస్యలు, స్థానిక పరిశ్రమల్లో ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ప్రకటించిన హామీలు మరియు వారికి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని అక్రిడేషన్ జర్నలిస్టులకు సొంత నిధులతో స్థలాలు కొని పట్టాలు అందిస్తానని హామీ ఇచ్చారు.వికారాబాద్ ప్రజలు నన్ను ఆదరించిన మాదిరిగా నా నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యే గా చేస్తే ఈ నియోజకవర్గంలో సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని అన్నారు. బీజేపీ పార్టీ లో కుల వివక్షత ఉందని అందుకే బిజేపీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వచ్చాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామలింగారెడ్డి, జడ్పిటిసిలు రాందాస్, నాగిశెట్టి, ఎంపీపీలు మాధవి, గిరిధర్ రెడ్డి, ప్రియాంక గుండ రెడ్డి, వైస్ ఎంపీపీ షాకీర్, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముల్తాని, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, మాక్స్ ద్,రుద్రప్ప పాటిల్, శంకర్ పాటిల్, దత్తు, రాజ్ కుమార్ స్వామి, రాజానెల్లి గ్రామస్తులు చిట్టి, సత్యానందం, బాస్కర్, స్వామిదాస్,రాములు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:.
నంద్యాల జిల్లాలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ మరియు జివిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయకులు జాయింట్ కలెక్టర్ ను కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. తండాలో ఎక్కువ శాతం భూ సమస్య, పైనే తాసిల్దారులకు అర్జీలు పెట్టుకున్న ఎలాంటి పరిష్కారాలు కావడం లేదని అన్నారు. ఎస్టీ బాలుర వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్లు డ్రైనేజీ పైప్ లైన్ కనెక్షన్ వంటి అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఎస్టి బాలుర వసతి గృహంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.



## న్యాయం గెలిచింది...

# రాజకీయం ఓడింది!



-దిగ్విజయంగా ముగిసిన పాత్రికేయుల దీక్షలు. - దీక్షలను విరమింపజేసిన డిఎస్పీలు.
- నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేస్తాం.
-ఉద్యమాన్ని వ్యూహాత్మకంగా నడిపిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు.
- ఇది జర్నలిస్టుల సమైక్య విజయం. -పాత్రికేయులలో ఉత్సాహాన్ని నింపిన ఉద్యమం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:

నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం దిగ్విజయంగా ముగిసాయి. 7వ రోజు ఎపియుడబ్లుజె రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్, ప్రింట్ మీడియా నంద్యాలజిల్లా అధ్యక్షులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నంద్యాలజిల్లా అధ్యక్షులు చలంబాబుల ఆధ్వర్యంలో 7వ రోజు దీక్షలో ఆత్మకూరు, నందికొట్కూరు, సిరివెళ్ళ, గడివేముల మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు తరలివచ్చారు. దీక్షలను బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముక్తార్ బాషా,నాయకులు అబ్దుల్ సలాం, ఏపీయుడబ్లుజే నాయకులు శ్యాంసుందర్, శశిశేఖర్, మధు , ఉస్మాన్ లు దీక్షాలోకూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. 7వ రోజు దీక్షలలో

ఏపీయుడబ్లుజే జిల్లా గౌరవాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, గౌరవ సలహాదారు కనకరాజుతో పాటు ఆత్మకూరుకు చెందిన పాత్రికేయులు శ్యామ్, మల్లయ్య, రవికుమార్, నాగేశ్వరరావు, చంద్ర,వెంకటరమణ ప్రసాద్, పుల్లయ్య, రమణగౌడ్, సిరివెళ్ళకు చెందిన ఓబులేసు, విష్ణుమూర్తి, నాగేంద్ర, సత్యనారాయణ, నందికొట్కూరుకు చెందిన పాత్రికేయులు రామాంజనేయులు, ఆంజనేయులు, పరమేష్,రహంతుల్లా, జంబులయ్య నంద్యాల పట్టణానికి చెందిన రిపోర్టర్లు అరుణ్, కిరణ్, నాగేశ్వర రెడ్డి, గోస్పాడు మౌలాలి,గడివేముల మస్తాన్, పాణ్యం రాముడులతో పాటు పెద్ద సంఖ్యలో పాత్రికేయులు

అర్ధనగ్న దీక్షలో పాల్గొన్నారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులతోపాటు నిరాహార దీక్షలో పాల్గొన్న పాత్రికేయులు అందరూ కలిసి జాతీయ రహదారిపై నిరసన తెలియజే సారు. అనంతరం పాత్రికేయులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష సమావేదిక వద్దకు నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విచారణ కమిటీ డిఎస్పి రామాంజి నాయక్ లు చేరుకున్నారు .ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులతో డిఎస్పి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహానంది స్టేషన్లో జర్నలిస్టులపై నమోదైన కేసులో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కౌంటర్ కేసును కొట్టివేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ డిఎస్పి రామాంజి నాయక్ మాట్లాడుతూ మే 15న జరిగిన సంఘటనలో వార్త మధు, రాజ్ న్యూస్ మధుగౌడ్ పై పెట్టిన కౌంటర్ కేసులను విచారించడం జరిగిందని, వాటిని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తొలగించడం జరిగిందని తెలిపారు. మధుపై దాడి కేసులో వీరారెడ్డి అతని అనుచర్లపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇరువురు డిఎస్పీలు దీక్షలో పాల్గొన్న విలేకరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె నాయకులు మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులు జరగడం బాధాకరమని జిల్లా కేంద్రమైన నంద్యాలలో గత ఏడు రోజులుగా చేస్తున్న దీక్షలకు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడం సంతోషకరమని,వారికి యూనియన్ తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మహానంది పాత్రికేయులు మధులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించడానికి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే శ్యాంసుందర్లాల్ నంద్యాల జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు లక్ష్మీనరసింహ అలియాస్ మధుబాబు మరియు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబులు రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న మొదటి రోజు నుండి చివరి రోజు వరకు వ్యూహాత్మకంగా నడిపించడంలో వారికి వారే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు. అంతేకాకుండా నంద్యాల జిల్లా లో మొట్ట మొదటిసారి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఏర్పాటు చేసుకోవడంతో పాటు జిల్లాలోని జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను తొలగించే ఉద్యమంలో విజయం సాధించి నంద్యాల జిల్లా కమిటీకి ఉత్సాహాన్ని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత మరియు సమిష్టి కృషి తోనే ఈ విజయం సాధించామని, భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలైన ఎదుర్కోవడానికి పాత్రికేయులందరూ ఐక్యమత్యంగా ముందుకు నడవాలన్నారు. ఈ ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





